తాలిత రోజులు

త్రిగోల్లపూడి నారాయణ

పూర్వకథ

రామయ్య పేదరైతు యువకుడు. కాని ఒకరికి తలవంచే రకంకాదు. అదే అతని మీద, అతని కుటుంబంమీద గ్రామపెత్తందార్ల కక్షకు కారణమైంది.

రామయ్యకూ, తులశమ్మకూ వారు రంకుకడతారు. రామయ్య సోదరి గౌరమ్మ మీద కూడా వారు అభాండాలు వేస్తారు. తండ్రి వారిద్దరినీ పూరడిస్తాడు.

నాగుమయ్య రెండో కోడలు అంజమ్మ తన మామ అన్న మాటలకు కోపమొచ్చి, చేతేతులా తన భర్త పున్నయ్యకు కట్లు అలవాటుచేసి, అతని పతనానికి కారణభూతురాలవుతుంది.

అప్పారావు పొలంలో తులశమ్మనుచూసి, అటకాయించాడు. రామయ్య రావడంతో అతడు కాళ్లకు బుద్ధిచెప్పాడు. రామయ్యా తులశమ్మా మనసులు విప్పుకుని మాట్లాడుకుంటారు.

రాజాసాహెబ్ రామానాయకుడి కూతురు మాణిక్యం మీద కన్ను వేశాడు. దౌర్జన్యంగా ఆమెను పట్టి ఇంటికి తెప్పించాడు. తనకూతురును దివాణానికి పంపనందుకు బసవయ్య అనే రైతును కూడా బంధించారు.

25

ఇరువురు వస్తాదులు వడగెత్తారు. రామయ్యను సమీపించారు. రామయ్య వాళ్ళపైపు తీక్షణంగా చూచాడు. తుణాలవున్న బడితెను కదిలించనే లేదు, సమీపించిన ఒడ్డువారు వస్తాదులను కుడి మోచేతితో నెట్టి దూరంగా పారజిమ్మాడు. ఆ త్రోపుకు ఓగ దాకులు మాదిరి తూలుతూ పోయి వెల్లక్రిందు బుగా పడిపోయారు.

అంతకోపంతోనూ నవ్వాడు రామయ్య. ఆ నవ్వు దివాణమంతా మారుమ్రోగిపోయింది. రాజాసాహెబు పైపుకు సూటిగా తిరిగాడు.

"బళ్ళర్యం అధికారం అన్నీ వున్నాయని అక్రమాలు ఆరంభించకు. ఆర్జేకాలం బ్రతకపు. జాగ్రత్త" అంటూ హెచ్చరించాడు. అతడి హెచ్చరిక రాజాసాహెబు చెవులలో శూలం మాదిరి గుచ్చుకపోయింది. రోషంతో లోనికి వచ్చేశాడు. మరుక్షణమే తుపాకీతో తిరిగి వచ్చాడు.

"ఆగండి" అంటూ గర్జించాడు రాజా సాహెబు.

"ఆగమనడానికి వీడెవడు, పదండి" అన్నాడు రామయ్య. అతడు వెనుకకు తిరిగి చూడకుండానే వెళ్తూ తన ముందున్న వారిని హెచ్చరించాడు. మువ్వురూ దివాణం గేటు దాటు తున్నారు.

రాజా సాహెబ్ యిక సహించలేక పోయాడు. తనను ధిక్కరించి వెళ్తూన్న రామయ్యకు సూటిగా తుపాకీని గురిపెట్టి గుర్రాన్ని నొక్కాడు.

"టిక్కు" మంది. తుపాకీ పేలలేదు.

విసుగుతో తుపాకీ దించాడు. క్రమాను కంచి చూచాడు. తూటాలు లేకపోవడం కనుపించింది. గేటు దాటిపోతున్న మువ్వురివైపు తీరని కోపంతో చూచాడు. చేతిలో తుపాకీని విసిరి నేలకేసి కొట్టాడు. చిందులు త్రొక్కుతూ లోపలికెళ్ళిపోయాడు.

24

"దొంగసచ్చినాడా"

"ఎంతవనికి పాలువడ్డాపునా?"

"యింటావంటా లేవనని చేశావు"

"నా కడుపున చెడబుట్టాపునా"

"ఇన్నిరోజులనుంది నిన్ను పెంచి పెద్దజేశినేంది ఇందుకేనా?"

"నలుగురిలో తలెత్తుకుని తిరగకుండా చేశావురా?"

ఈ విధంగా బసవయ్య శేకలువేస్తున్నారు. ఉంటికివచ్చినదగ్గరనుండి అతడినోరు మూత పడలేదు. రామయ్య ఎదురింటి మొగశాల నానుకుని గుడ్లవెంట నీరు కారుస్తూ నిలుచున్నారు.

"నా కొయకని చెప్పకోడం నీ గ్గు చేటు. ఇంట్లోనుంది వెళ్ళిపో. చచ్చాడనుకుంటాను" అన్నాడు తిరిగి బసవయ్య. ఆయన మాటలు విన్నకొంది రామయ్యకు దుఃఖం ముంచుకస్తుంది. బావుమని ఏడ్చాడు. బయట ఎడ్లవసారాలోకి వెళ్ళిచేరాడు. అతడలా వెళ్తూంటే గొరమ్మ ప్రాణం తరుక్కుని పోయింది.

"తమ్ముడు దొంగతనం చేశాడంటే నీవెట్టా నమ్ముతున్నావయ్యా" అంది.

"దొంగవదవను విన్నిదిట్టినా ఎదురులేదు. లేయలేదంటేమాత్రం నమ్మేదెట్లా."

"చిన్నతనంలే అయ్యా పోనిద్దూ."

బసవయ్య ఎగిరిపడ్డాడు. "ఛీ సిగ్గులేకపోతే సరి. నీవూ చిన్న దానవే" అని కసరు తున్నాడు.

"నే నేమన్నానే, నన్ను కసురుకుంటావు."

"చెప్పిన మాటలు వినకపోతే కసురుకోక పోతే దేమిటి? బ్రతికిన నాలుగు రోజులూ కుంచినానే బ్రతకాలి. ఎవరి కొంపల్లో వాళ్ళు పడ్తే యీ నరకయాతనలన్నీ నే నెందుకు అనుభవించాలినివస్తుంది" అన్నాడు. ఆయన మాటలు చూడాయగా గ్రహించింది గౌరమ్మ.

"అనేదేదో తెలిపేట్టుగానే అను అయ్యా" అంది.

ఉన్నకొంది బసవయ్య కోపం సుతిమించి పోతూంది. దివాణంలో జరిగిన మాటలు ఒక్కొక్కటి గుర్తుకు వచ్చి అతడి హృదయం బాధతో ఉడికిపోతూంది. ఆ కోపంలో కన్న కూతురు అనే దృష్టికూడా మరిపోయింది.

"మొండి పుండరవు నాకపోతే నీకి వట్టుదల ఏమిటి? నీవు నీ మొగుడి దగ్గర వుంటే నాకి కష్టాలన్నీ ఎందుకు వస్తాయి" అన్నాడు.

గౌరమ్మ అదిరిపడింది. అనుకోని విధంగా అయన నోటినుండి వస్తున్న ప్రతిమాట పిడుగుమాదిరి ఆమె హృదయాన్ని ప్రక్కలు చేస్తూంది. ఆమె కంటినిండా నీరు పెట్టింది.

"ఇంతకూ నేను ఉరిపోనుకొని చచ్చేరోజు వచ్చింది" అన్నాడు బసవయ్య. అతడి కసి తీరనేదేదు.

ఆమెకు రోషమెత్తుకుంది. "నీకంత బరువుగా వుంటే నే నే ఉరిపోసుకుని చస్తాలే అయ్యా" అంది గౌరమ్మ. చరచరా లోనికెళ్లిపోయింది. ఏడమర యింట్లో చీకట్లో నిల్చుని వెక్కివెక్కి ఏడవసాగింది.

బసవయ్యకోపం తగ్గు ముఖానికి రాలేదు.

"చావండి. అక్కాడమ్ము లిద్దరూ కిట్టగట్టుకుని చావండి" అన్నాడు కసిగా.

ఆ సమయానికల్లా రామానాయకుడు లోపలికొచ్చాడు. బసవయ్య చివరి వాక్యాలు విన్నాడు. తన కూతురుకు చేసిన మేలుకు రామయ్య నెత్తుకుని గంతులేద్దామని వచ్చాడు. అతడి సంతోషం అంతా నీరుగారి పోయింది.

"రామయ్యబాబూ ఎక్కడున్నావయ్యా" అన్నాడు.

"ఆ దొంగగాడెదకొడుకుకో ఏం పని రా నాయకుడా" అడిగాడు బసవయ్య. ఆమాట లలో యింకా ఉద్రిక్తం కనుపిస్తూనేవుంది.

దిగాలుపడి చూచాడు రామానాయకుడు. "ఏమిటిబావయ్యా కోపంలో వున్నావు" అన్నాడు.

బసవయ్య తన అక్కను పెళ్ళిపోమ ంటున్నారు. "నాకొంప పడిపోతే నవ్వులపాలయింది. నాకొడుకు దొంగ నాబిడ్డలం..." అని అపాడు బసవయ్య. తలచేత్తో పట్టుకున్నాడు.

"రామ రామా, ఆమాటలనకు బావయ్యా రామయ్యలాంటి మంచిమనిషి గౌరమ్మలాంటి బుద్ధిమంతురాలు మన గ్రామంలోనే లేదు" అన్నాడు. అతడి ఒత్తాసు మాటలు విని బసవయ్యకు సందేహం కలిగింది. నెమ్మదిగా ఆలోచించారు.

"నాయకుడూ మా రాముడు, కనకయ్య దొడ్డో కంటెలు విరిచాడట నిజమేనా?" అనడిగాడు.

రామానాయకుడు అప్పటికి ఊపూనుకున్నాడు. బసవయ్య కోపకారణం బోధపడింది.

"బావయ్యా కోపం తగ్గించి నేను చెప్పేది విను. అంతా బోధపడ్తాడి" అన్నాడు.

చెప్పమన్నట్లు తలూపారు బసవయ్య.

రామానాయడు ప్రారంభించాడు :

మునురుపట్టినసానుడు అవులు కొండదిగక పోవడం, ఆ రాత్రి చదరాలపై అవులను దొడ్డి దేయడం మొదలయిన విషయాలనుండి మొదల్డాని ఆ నాతి జరిగింది జరిగినట్లుగా చెప్పి వేశాడు. ఆ మధ్య రామయ్య ఒకడే గాకుండా పున్నయ్యకూడా వున్నాడని బసవయ్యకు తెలిసి వచ్చింది. తిరిగి రామానాయకుడు కలిగించు కున్నాడు.

"నానరమ్మదొడ్లో తెమ్మన్నది కనకయ్య."

"అందుకు తగినట్లా స్తిగా అతడి దొడ్లోనే తెచ్చారు మన రామయ్యబాబు"

"ఇందులో ఎవరు దొంగ?"

"ఎవరిది తప్పు?" అని అగాడు రామా నాయకుడు.

చివరిదనుకా విని తాపీగా ఆలోచించాడు బసవయ్య. చివరకు అన్నాడు. "ఏమయినా అతడిదొడ్లో అడుగుపెట్టడం తప్పే నాయ కుడూ."

"గ్రామం వారందరూ రామయ్యను మెచ్చు కుంటున్నారు. లోపికి తగినశాస్తి చేశాడని అందులో తప్పులేదనీ అంటున్నారు" అన్నాడు రామానాయకుడు.

నిట్టూర్చాడు బసవయ్య "యీవిషయాలన్నీ నాకేందెలుసును నాయకుడూ.ఎన్నడూ నోరెత్తి తిట్టుకోని నా బిడ్డలిద్దరిని నోటికొచ్చిన మాట లన్నాను. నన్నుదేవుడు శమించడు"అన్నాడు. అతడి గొంతుదుఃఖంతో వణకింది. పై కండు వాతో కంటి నీరు తుడుచుకున్నాడు.

గౌరమ్మ వెలుపలకు వచ్చింది. "నన్నూ ఉరిపోకే తిట్టారు నాయక మామా" అంది ఏడుస్తూ

బసవయ్య లేచి కూచుని వీపుపైచేయి వేసి నిమిరాడు.

"అంతా గ్రహచార మహిమ్మా" అన్నాడు మెల్లగా, అతడు ఎడ్లవసారావైపుకు వెళ్తూంటే రామానాయకుడూ అనుసరించాడు. ప్రమిదలు ఎత్తుకుని గౌరమ్మ వెనుకనడచింది.

చీకటిలో ఒసారా నిద్రాణి అనుకుని ఎక్కిళ్లుపడ్తూ కూర్చున్నాడు రామయ్య. బసవయ్య సమీపించాడు.

"లే-నాయన. నోరుపడ్డని కూతలుకూశాను. నా నోరుపడ్డ" అన్నాడు.

రామయ్య లేచి తండ్రిని కౌగలించు కున్నాడు. "అయ్యా" అంటూ బావుమని ఏడ్చాడు.

అందరికళ్ల వెంట నీళ్ళు దిరిగాయి.

"రాముడూ యింకెప్పుడూ అల్లాంటివనులు చేయకు" అన్నాడు బసవయ్య. అందరూ తలని తోపలికి వెళ్ళిపోయారు.

ప్రార్థించాడు.

ఈ లోపులో డాక్టరు మూడు సార్లు మంత్రం చెట్టాడు. వేపమండలు చూటలోదోపి తిరిగి చెన్నయ్య వద్దకు వచ్చాడు. అప్పటికి చెన్నయ్య నోటినుండి నురుగుపడడం తగ్గింది. మెలికలు తిరగడంకూడా తగ్గింది. కాని దేహం చలువలు క్రమ్మకొని వచ్చింది.

చేతినాడి పరీక్షించాడు డాక్టరు. నాడి అందడంలేదు. పెదవి విరిచాడు. ముక్కులవద్ద చేయి పెట్టి చూచాడు. శ్వాసఆడడం తక్కువగా కనుపించింది.

"జీవి ఎప్పుడో లేచిపోయింది" అన్నాడు.

అంజమ్మ గొల్లున ఏడ్చు లంకించుకుంది. ముకుళిత హస్తాలతో స్వామిముందు నిల్చున్న తండ్రి కొడుకు లిద్దరూ బావురుమన్నారు. గుండెలు బాదుకుంటూ వచ్చి చెన్నయ్యపై పడ్డారు

మందుల సంచి తగిలించుకుని డాక్టరు వెలుపలకువచ్చాడు బజారు మొత్తలలో నిలువ బడివున్న అప్పారావు చూచాడు.

"ఏమయింది డాక్టరూ?" అనడిగాడు.

"పెట్టిన రుణం తీర్చుకుని పోయాడు." అన్నాడు డాక్టరు. అతడు కర్మ సిద్ధాంతాన్ని అనుసరించి మాట్లాడాడు.

తలూపాడు అప్పారావు. "గాలికాస్తాలేచి పోయిందన్నమాట. అంతేనే నూకలు భూమ్మీద అయిపోయాయంటయి" అన్నాడు.

"ఏముందయ్యగారూ ఆకాస్త గాలిపోతే హానవజీవితం ఏముంది? యివ్వాళ యింట్లో రేపు మంట్లో" అన్నాడు డాక్టరు.

అదే సమయంలో తులశమ్మ బయట కెళ్తూంది. మొత్తలలో నిల్చుని మాట్లాడుతున్న అప్పారావునూ డాక్టరునూ, యిద్దరినీ చూచి తలవంచుకు తొలగిపోతూంది.

అప్పారావు కల్పించుకుని మాట్లాడాడు. "ఎవ్వరం శాశ్వతంగా యిక్కడ వుండబోమ, మళ్ళీ చిన్న చిన్న మాటలకు చింపి గందెడు చేసుకుంటామూ" అన్నాడు. అతడివైపు చిడి ముడి పాటుతో చూచింది తులశమ్మ. నాలుగు అడుగులు ముందుకు నడిచి కాంక్రీంచి ఉమ్మి వేశింది. తిరిగిచూడకుండా వెళ్లిపోయింది.

అదిచూచి డాక్టరు సాహెబు నవ్వుతూ వెళ్ళిపోయాడు.

అవమానంతో క్రుంగిపోయాడు అప్పా రావు. ఆమె బజారు మూలదిరిగి పోయే దనుకా కన్నార్పకుండా చూశాడు. చివరకు ధీమాగా తలూపాడు.

తరువాత దంకలో నున్న జనన మరణ రిజిష్టరీ బయటకు దీశాడు. తిథి, వారం, ఘడి యలు, విఘడియలు వ్రాసుకున్నాడు. ప్రక్కన చెన్నయ్య పేరు చేర్చాడు. ఇంకోవైపు నోరో "మరణం" అరటూ వ్రాశి రిజిస్టరుమూసివేశాడు. దానిని ఎప్పటి మాదిరి దంకలో పెట్టుకుని యింటికి బయలు దేరాడు.

26

సాయంత్రం ప్రొద్దువాటవాలి పోయింది.

ముందు దావిడిలో కట్టపీటపై కూర్చుని భాగవతం పారాయణం చేస్తున్నాడు అప్పా రావు. రాజేశ్వర్రావు అర్థం వివరిస్తున్నాడు. ఆత్తకోడళ్ళు యిరువురూ సమీపంలో కూర్చుని వింటున్నారు.

"ఆహా పోతన్నగారు ఎంతదక్కగా వర్ణిం చారు. మానవుడు తరించవలసిన మార్గాలన్నీ వివరించారు" అన్నాడు రాజేశ్వరరావు. కామే శ్వరమ్మ కోరలును హెచ్చరించింది.

"వింటున్నావుకే" అంది.

రాజేశ్వరి తండ్రు మూతలు వడ్తున్నయి. అత్తగారి హెచ్చరికతో నిద్రమత్తు వదిలింది. రెప్పలల్లారుస్తూ అత్తగారివైపు చూచింది.

"వింటూనే వున్నాగదండీ" అంది.

అప్పారావు తిరిగి ప్రారంభించాడు.

"సర్వభూతములకు సమదూ నెచ్చెలి..." అంటూ అతడికంఠం భాగవతం వాణితో రాగంతీస్తూ పలుకుతూంది.

నాగుమయ్య అచ్చటకు వచ్చారు. అప్పా రావు భాగవతపారాయణ ఆపివేశాడు. అందరూ అతడివైపుకు చిరాకుగా చూచారు.

"శవాన్ని పొరవేశారా నాగన్నా" అన్నాడు అప్పారావు. మర్యాద కోసరం పటుకరించాడేగాని పరువులో ప్రేగులు గెలుకు కుంటున్నయి. అంటు మనిషి వచ్చి వాకిట్లో నిల్చున్నాడని అతడి భయం.

నాగుమయ్య నవ్వారు. కామేశ్వరమ్మ అందుకుంది.

"యిది బ్రాహ్మల కొంపనుకున్నావా? శూద్రుల కొంపను కున్నావా?" అందామె. ఆమెకువంతగా అందుకున్నాడు రాజేశ్వరరావు.

"బుద్ధిలేదూ శవాన్ని పారవేయకుండా యిటు వచ్చావు" అన్నాడు.

"రాజేశ్వరీ అవుపేదా నీళ్ళు పట్రావమ్మా. శుద్ధిపెట్టుకుందాము" అంది కామేశ్వరమ్మ. రాజేశ్వరి లేచిపోయింది.

"మా చెన్నయ్య ప్రతికేవున్నాడండీ" అన్నాడు నాగుమయ్య. మెల్లగా నత్తారు. అందరూ గుడ్లు తేలవేశారు.

"ఏమిటేమిటీ ?!" అన్నాడప్పారావు.

"వాడు చావలేదూ?" ప్రశ్నించాడు రాజేశ్వర్రావు.

"లేదండీ. యిప్పుడు బాగా మాట్లాడు తున్నాడు." అన్నాడు నాగుమయ్య.

"త్రాచు కరిచి చావడమూ తిరిగి బ్రతక డమూ నమ్మేటట్టు లేదే?" అన్నాడప్పారావు.

"రాచపాముకాదండీ. గమళ్ళ ముండ మంగకాయపొడి కలిపిన కల్లు పోశింది. దాంతో బాగా తిక్కఎక్కింది. అందులో కొత్తగా తాగుడు నేర్చుకుగదూ నానా అగమూ చేశాడు" అన్నాడు నాగుమయ్య.

"అమ్మో మరణ రిజిష్టరులో అతడిపేరు ఎక్కించాసే" అన్నాడప్పారావు.

"అదే తమతో మనవిచేసి పేరు కొట్టివే యించుకుందామని వచ్చాను" అన్నాడు నాగు మయ్య.

ఎగిరిపడ్డాడు అప్పారావు. ఆ పాటుకు కట్ల పీట కిరకిరలాడింది.

"జనన మరణ రిజిష్టరులో వ్రాయడమంటే పిల్లలు ఆటలు గావోయి. నాగన్నా" అన్నాడు అప్పారావు

"తమరలా తెలవిస్తే..."

"సరిసరి. ఇది సర్కారీ దస్తం తుడుపులు కొట్టివేతలు పెడితే మా పని హతాశమవు"

"ఆ యదవ బతికినట్టుగా వక్కముక్క రాయండి" !

"పిల్లెడు"

"న్యాయంఅన్యాయం విచారించేపెబుపులు."

"ఏమాటకా కేమొచ్చితే ముందు నాతల ఎగిరిపోతూంది."

"బతికివున్నవాణ్ణి చచ్చాడని రాయడం అన్యాయం."

"ఇందులో అన్యాయం ఏముంది? వైద్యుడు చచ్చిపోయాడని చెప్పాకనే శిశిష్టరులో ఎక్కించాం."

"అతడు పొరపడి వుంటాడులెండి."

"ఊపిరున్న నేనెరుగనా నాన్నా? అతడు నాటు వైద్యంలోగాని మూలవైద్యంలోగాని మనుడు. పేరున్నవాడు గూడ, అతడు పొరపడ్డం నమ్మ శక్యం కానిమాట' అన్నాడు అళ్ళర్యాన్ని ప్రకటించుకూ.

"ఎవరికయినా పొరపాటనేది సహజమే గదండీ."

"ఈ చచ్చు కబుర్లు నామందు సాగవు నాగన్నా. సర్కారీ మొహరు రిజిష్టరు దాబలా ప్రకారం మీ చెన్నుడు పక్కా రూపు నేనటి క్రితమే చనిపోయాడు. తెలుసా?"

"అన్యాయం. మావాడు బ్రతికే ఉన్నాడు గదండీ"

"నిన్నెవరడిగారు. వాడు చచ్చినట్లు చట్టం ఒప్పుకుంటూంటే" అన్నాడు అప్పారావు.కండ్లు పై కెగురవేశాడు. పల్లెవాటు సిద్ధుకుని గంభీ రంగా కూర్చున్నాడు. నాగుమయ్య తలవంచి నిల్చున్నారు. అతడు చెప్పిన సాపులన్నీ అప్పారావు వాదనముందు పనికిరాకుండాపోయి నయి. రాజేశ్వర్రావు పకపకలాడుతూ నవ్వాడు. అతడి నవ్వు దాదాపు అర్వం సకిలింపులాగానే వుంటుంది.

"అదృష్టవంతుడిని నాగన్నా. వాడి వరకు అట్టుపన్ను తప్పుకుంది." అన్నాడు.

"తమదు పెద్దలుకూడా అలాగే తెలవిస్తు న్నాడు. పన్ను కట్టాల్సి వస్తుందని బ్రతికిన వాణ్ణి చచ్చేనట్లు ఒప్పుకుంటామా?" అన్నాడు నాగుమయ్య.

"మొండి వేషాలు వేయకు నాగన్నా" అసరి దాడు అప్పారావు.

నిజంగానే నాగుమయ్య మొండికేశాడు.

"డాపరు సాహెబును సాక్ష్యం తీసుకోండి. అతడు యిస్తుడెట్లా చెప్తే అట్లా రాయండి" అన్నాడు.

అప్పారావు మండిపడ్డాడు. "అయితే కోర్టు కెళ్ళు. చచ్చిందీ బ్రతికిందీ కోర్టువారే నిర్ణ యిస్తారు" అన్నాడు.

ఇప్పుడిమధ్య వాదన ఎంతకూ తెగలేదు. కామేశ్వరమ్మకు విసుగెత్తింది. ఆమెలేచి లోని కెళ్లిపోయింది. వెళ్తూన్న ఆమెను చూచాడు నాగుమయ్య. అతడి బుర్రలో మెరుపుమాదిరి ఒక ఉపాయం తోచింది. చరచరా నందుకు దిరిగిపోయాడు.

"పెద్దమ్మగారూ" అని పిల్చాడు.

కామేశ్వరమ్మ లోపలినుండి వచ్చింది. "ఏమిటి నాగన్నా" అంది. నందుదావిపద్దనున్న బండపై కూర్చుంది. ఆమెకు సమీపంలో నిల్చు న్నాడు నాగుమయ్య విషయాలన్నీ ఆమెతో వివరంగా చెప్పుకున్నాడు. చెన్నయ్య బ్రతికి వున్నట్లు వ్రాయిందమని మొరపెట్టుకున్నాడు. తమయకోరింది తెచ్చియిచ్చుకుంటానని గీమా లాడాడు.

చివరకామె నవ్వింది.

"సరేలే నాగన్నా. అబ్బాయితో చెప్తాలే" అంది.

ఇంటలో రాజేశ్వరి ఆవుపెండ తీసుకుని వచ్చింది. నందుదావిపద్దనున్న నాగుమయ్యను చూచింది. "మొదటష్టపాడా నందుదావి గూడా మైలబడవేశావు" అంది.

నాగుమయ్య వెనుకకు దిరిగాడు. కామేశ్వ రమ్మ నవ్వింది.

"వాళ్ళచెన్నుడు బావలేదుటే. బ్రతికేవున్నా డుట" అంది. ఆ మాటలు విని రాజేశ్వరి ప్రతి మలా నిలబడిపోయింది.

"సరేలే వచ్చి చేతులు శుభ్రపడ్డకో" అంది తిరిగి కామేశ్వరమ్మ. అత్తగారి మాటలతో తేరుకుంది రాజేశ్వరి. చేతులలోనున్న పెండను గిరాటువేసి చేతులు శుభ్రంగా కడుక్కువచ్చింది.

నాగుమయ్య వెళ్ళిపోవడానికి తయారులో వున్నాడు. కామేశ్వరమ్మ హెచ్చరించింది. "మరచిపోయేవు నాగన్నా యింట్లో వస్సుగిం జన్నమాటలేదు. గోనె నిండా పట్టిపంపిచా"

"చెప్పాలా తల్లీ? పంపిస్తాలెండి"

"నా మతి మండ డా మిరపకాయలుగూడా లేనట్లున్నయి" అంది తిరిగి కామేశ్వరమ్మ - రాజేశ్వరి కల్పించుకుంది.

"మిగిలినవన్నీ ఉన్నట్టే మాట్లాడుతున్నా రేమిటీ? నేతి అటక నిండుకుంది" అని ఆమె జ్ఞప్తికి చేసింది.

నాగుమయ్య నవ్వారు. "అన్నీ తెచ్చి అప్పగించుకుంటాను. మా చెన్నుడు బ్రతికి వున్నట్లు కాగితమ్ముక్కమీద దాఖలా పుంచాలి" అన్నాడు. అతడి మాటలువిని కామేశ్వరమ్మ నవ్వింది. ఆమె ఎండ్లు పొరల మాదిరి బయ టకు వచ్చినయి.

"కరణం మనవాడయితే కలం మనది గాకుండా పోతుందా పిచ్చివాడా?" అందామె.

"సరేలే అమ్మగారూ" అంటూ నాగుమయ్య నవ్వుతూ బయలుదేరాడు.

"నాగన్నా కూరగాయలు వీమన్నా వుంటే వచ్చేటప్పుడు పట్టుకురా." అంది కామేశ్వరమ్మ.

తలూపాడు నాగుమయ్య. నందుదోవన వీధిలోకి వచ్చాడు.

స్వీకారం

ఆంధ్ర నాటకదర్శిని
సంకలనం : శ్రీ శ్రీనివాస చక్రవర్తి
వెల : రు. 8.00
ప్రతులకు : జయంతి పబ్లికేషన్స్, గోపాలరెడ్డిరోడ్, విజయవాడ - 2

* * *

పంజరంలో పక్షులు
(నాటకం)
రచయిత : శ్రీ వినోట్టి శ్రీరామమూర్తి
వెల : రు. 2-25 లు
ప్రతులకు : శ్రీ మురళీకృష్ణ స్టోర్స్, పవర్‌పేట - ఏలూరు.

* * *

గురుచరిత్ర
రచయిత : శ్రీ వేమూరి వెంకటేశ్వర్రావు
వెల : రూ 3 లు

సాయిబాబా చరిత్ర
రచన : నాగశ్రీ.
వెల : రు. 8.00

వాక్చిత్రం

మూగమనసు

— శ్రీ అజీజ్

తిన్నడు ప్రమిద వెలిగించిన ప్రదేశం- కాలుడు రక్షాలు వెదజల్లిన ఆవని- నిత్యకరి పూలతో నాట్యాలాడిన దేవళం- ముక్కంటి కంట మోక్షసాధనావళులు దొరలిన పుణ్యక్షేత్రం-కాళహస్తి,

శివభక్తులకు కలలో కనిపించే పవిత్ర ప్రదేశం.

దానికెందుకో అంతశ్శక్తి !

కాళహస్తికి జానెడు దూరంలో మరో అశ్శాత క్షేత్రముంది.

అసలది అశ్శాతమెందుకైందనేది ప్రశ్న ! సహవాసం అసమంజసమైందేమీకాదు.

తిన్నడి భక్తిలో అహాయకత్వం దాగివుంది. కాలనాగు బుసల్లో భక్తి-విశ్వాసాలునిండివున్నా, అది అర్థంకాని మూగభక్తి. ఇవన్నీ జీర్ణించు కొని వున్న మరో భక్తుడు మోజెనికి దూర మయ్యాడు. కారణం?

"....."

* * *

ధర్మాన్ని తమ అడుగుల్లో నలిచి మీద గుండెల్ని కావలిసినంతగా పిండుకున్న అవినీతి పడుటు పై మరచి నిద్రపోతున్న ఒకకాళరాత్రి చిన్నచేత కరచి కూటికోసం ప్రయాస పడిం దొక మూరుకాళ్ళ ముసలి. అతో అస్తిపంజర. ఒక వికృతస్వరూపం !!

తనకు విలువంటూ ఏమయినా వుంటే దాన్ని పరిష్కరించమని మూడవకాలు బ్రతుకు రోడ్డుమీద చేస్తున్న కష్టాన్ని విన్న వాళ్ళెవరూ లేరు. ఎవరూ అర్థం చేసుకోలేని దాని తోడన కొన్నాళ్ళకు మూగదైంది.

సగం ఆరిగిండి కొట్టికాలు.

ఇరుకెన్నాళ్ళు? అనుకున్నారు.

ఇలా ప్రతిరోజూ అనుకున్నారు. అనుకోవ టమే మిగిలింది.

ప్రతిరోజూ అదే దారి-దారి మారదు.

రోజూ అతను చూస్తున్న మనుషుల్లో మార్పులొస్తున్నాయి.

చిన్నలు పెద్దవాళ్ళయ్యారు.

పెద్దలు మట్టిలో కలిశారు.

ఒక దయాసాగరుడు సాగరయాత్రలో అంతమయ్యాడు. ఒక పిల్లవాడు క్షణికావేశా లకు లోనై వశమైపోయాడు.

రెండు అమ్మరహృదయాల ఉసూన వున్న కొంగు నెత్తికెక్కింది.

"ఇంకా ఎన్ని ఎడ్డూరాలు చూపిస్తాము ?" ముసలివాడు గొణుక్కున్నాడు.

మసక కాంతుల్ని విడజమ్ముతున్న దీపాన్ని చూసి "రామరాజ్యంలిదియే-" అనే పద్యం మనసం చేసుకున్నారు.

ఐదువెక్కని జోలిని ఐదువుగా మోస్తూ శివాలయంవైపు నడిచారు.

మానసరహితమైన, ఎండిన కాళ్ళు భారంగా అడుగులు వేశాయి.

'వచ్చాను నా దేవుడిదగ్గరికి ..!' వణికే చేతుల్ని ఏకంచేసి నమస్కరించాడు శూన్యం లోకి.

-ఎండు వేడెక్కిన మెట్లమీద విశ్రమించ డానికి ప్రయత్నంచేస్తూ - బ్రతుకుతూ, భయ పడుతూ, చావడానికి ప్రయత్నం చేయలేక బ్రతుకుతూ -

నడవలేక నడుస్తూ .....పూజల ఫలాన్ని కాంక్షిస్తూ...ఎదురు చూస్తూ. అదొక దిన చర్య.

తెలతెలవారుతుంటే మరో యిద్దరు వస్తా రక్కడికి. శివుడ్ని దర్శించిన తరువాత ఎంతో సంతోషంతో అతన్ని సందరిస్తారు.

కొంతసేపటికి ఎండెస్కుతుంది.

బలహీనంగా కాళ్ళు ధూప్రదక్షిణం జేస్తాయి. మళ్ళీ చీకటి పడ్తుంది... దేవునికి దండం.

వేడెక్కిన మెట్లు-

నిరాశతో నడుం వాల్చటం... దినచర్య మారదు.

మారని దినచర్యలో మారుతున్న భావాలతో మ్రగ్గిపోతూ దినచర్యను పాటించటం ఒక అల వాటయి పోయింది.

ఒకనాడు రాత్రి దేవాలయం అడుగుమీద మంకోలేకపోయారు.

చీకటి పెద్ద తుపానును వెంటేసుకొని వచ్చింది.

వర్షం-

గాలి విసట—

మంటపంలోని వెళ్ళి ముడుచుకున్నారు. శిథిలావస్థలో వున్న ఆలయం ఎప్పుడు కూలు ఉందో నని ఆశపడుతూ—

కాని ప్రళయంతరువాత తెల్లవారింది.

రోజూ వచ్చే మరో యిద్దరు భక్తులు రాలేదు.

"ఎందుకురాలేదో పాపం ?" అనుకున్నారు.

ఏ మూలనో భయం అతన్ని పీడించింది.

ఎడమ పార్శ్వం దుల్లుమంది-

మనస్సు కీడును శంకించింది.

'ఏదో జరగకూడనిదే జరిగింది...' అతని హృదయం వేయి గొంతుకలతో పుట్టాటించింది. వద్దనుకున్నా ఆవేశాలు పదే పదే అతన్ని ఆవరించాయి.

"భగవంతుడా ! నన్ను క్షమించు. నీ సమ క్షంలోనే నీశక్తిని శంకిస్తున్నాను. నాలోని యీ ఆరాటాన్ని అణచివేసేయి ! ఇలా జరగ కుండా వుండేట్లు ప్రార్థించటానికి నాకు శక్తిని ప్రసాదించు."

చేతులెత్తి, మాట్లాడని శివలింగం ముందు ప్రణమిల్లాడు.

మెల్లగా లేచి అటుతేని వెళ్ళాడు.

ఏం చూశాడు ?

ఇల్లు కూలిపోయింది. కప్పుకింద నలిగిన రెండు దేహాలు -

వింతగా చూస్తుంది జనం.

రెండు కండ్లూ మూసుకున్నాడు ముసలి వాడు.

'కండ్లు సరిగా కనుపించని నాకు యీ హొరం ఇంత స్పష్టంగా కనిపిస్తుందేం?' 'నేనేనా పాపిష్టవాడిని? బ్రతికి చేయవలసిం దేమీ చేసకుండా నిస్సారమైన యీ జీవితానికి అర్థం ఏమిటి?'

కన్నీరు కరువైందేమో? ఆళ్ళవులపైనా ధారపోయలేకపోయాడు.

ఆరోజుల్లా వారి ఆత్మశాంతికోసం, శాంతి లేని ఆత్మతో ప్రార్థనలు చేశాడు.

'కన్నీరు కార్చగలిగి!వాళ్ళకే యీ లోకం! నన్ను నీలో ఐక్యంచేసుకో. ఇంత చీకట్లో ఒంటరిగా నీ కాళ్ళవద్ద పడుకునే యీ భాగ్యం ...ఏమిటో యీ బంధం?'

మళ్ళీ చీకటి !

'ప్రతి చీకటి రాత్రి నాలోనే అంతమయి పోతే!' ఎప్పుడూ యీమాటనే అనుకుంటాడు. ప్రతి అమావాస్యనాడు. వద్దనుకునే అనుకుం టాడు.

'చీకటి మళ్ళీ - మళ్ళీ రాకుండా వుంటే ? .. ఎంత బాగు ?

బ్రతుకుపోని సుఖదుఃఖాలలో ఒక ఆశేశాన్ని నిర్దాక్షిణ్యంగా చంపి వేయడంలో ఆ ముసలి వాడిలోనున్న ఉదాత్తత ఏమిటి? కోపమున్న ప్పుడే తమను దాటింద గలిగితే మానవుడు భగవంతుడ్నే శాసిస్తున్నాడన్నమాట ఎవరూ పరిష్కరించలేని విషయాన్ని తనే పరిష్క రించటానికి పూనుకున్న దన్నమాట.

నడుచు నారాయణుడౌతున్నా డన్నమాట.

అందుకనే నేమో.... ఆత్మహత్య మహా

(మిగతా 8 వ పేజీలో)

మల్టి కాంప్లెక్స్

ఆయుర్వేద ఇంజక్షన్

సరముల బలహీనతకు, అనేకరకము లైన విటమినులు లోపమువలన కలుగు వాతరోగాలకు రామబాణము. 10 మి. లి. వయిల్ రు. 3-50. పోస్టేజి రు. 1-20

ఇండియన్ మెడిసన్ హౌస్
విజయవాడ 2

నారసింహతైలం

బంగారు చేరినది. మేహము, నిత్కాక నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బలమును, శక్తివృద్ధినికలిగించును.20మి. డబ్బీ రు.8-6-0

రోజాపుష్ప లేహ్యము

ఆకీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగిం చును. 15 తు. డబ్బీ రు. 1-4-0, పోస్టేజి రు. 1-1-0. మా త్యాజలాగు, క్యాలండరు ఉచితం. పి.సి.ఏ. అ

నవంబరు 23 వ తేదీన విడుదల అయిన సాధనావారి "తోబుట్టువులు"లో సావిత్రి

బాబూ మూవీస్ 'మూగ మనసులు'

భద్రాచలం, దవళేశ్వరం, ముక్తేశ్వరం, కోటిపల్లి ప్రాంతాలలో గోదావరి సుందర తీరంలో విశేషభాగం చిత్రీకరించిన బాబూ మూవీస్‌వారి "మూగ మనసులు" వచ్చేడిసెంబర్ ఆఖరులో విడుదల కాగలదని తెలుస్తున్నది. వీరిప్పుడు రీకార్డింగ్‌లో వున్నారు. దర్శకులు శ్రీ అదుర్తి, శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ. శ్రీఆత్రేయలతోపాటు కళాధరనలో భాగస్వామి అయిన ఈ చిత్రంలో నాగేశ్వరరావు, సావిత్రి, జమున, గుమ్మడి, సూర్యకాంతం, పద్మనాభం, రామలింగయ్య మున్నగువారు పాత్రధారులు. మాటలు: ఆత్రేయ; పాటలు: ఆత్రేయ, కొసరాజు; సంగీతం: కె. వి. మహదేవన్.

భరణీవారి 'వివాహబంధం'

'సాత్‌పాకేబంధా' అన్న బెంగాలీచిత్రం ఆధారంగా భరణీ పిక్చర్స్‌వారు నిర్మిస్తున్న చిత్రం (వివాహబంధం)లో యిప్పటికి నాలుగు రీళ్లు ముగిశాయి. నాయకీ నాయకులు భానుమతి రామారావులు. ఇంకా కన్నాంబ, నాగయ్య, ప్రభాకరరెడ్డి, వాసంతి, పద్మనాభం మున్నగువారు పాల్గొనుచున్నారు.

ఛాయ: అన్నయ్య. సంగీత పర్యవేక్షకత్వం: భానుమతి. మాటలు: వీ. విశ్వేశ్వరరావు. దర్శకత్వం: వి. రామకృష్ణ.

రాజరాజేశ్వరీ చిత్రం షూటింగ్ ప్రారంభం

కృష్ణకుమారి, కాంతారావు, జగ్గయ్య, భానుదేవి, సూర్యకాంతం, చలం, రాజబాబు మున్నగువారితో రాజరాజేశ్వరీవారు తలపెట్టిన సాంఘిక చిత్రం షూటింగ్ యిటీవల ప్రారంభమయింది. ఈ చిత్రానికి హిందీచిత్రం 'ఆర్తి' ఆధారం.

భాస్కర్ ప్రొడక్షన్సు తెలుగు చిత్రం

మలయాళ రచయిత శ్రీ కె. వి. కొట్టారాన్ వ్రాసిన కథ ఆధారంగా భాస్కర్ ప్రొడక్షన్సు వారు భానుమతి, రామారావులు ముఖ్యపాత్రధారులుగా నూతన చిత్రాన్ని తలపెట్టారు. ఇంకా, గుమ్మడి, రేలంగి, సూర్యకాంతం మున్నగువారు కూడ వున్నారు. సంభాషణలు సముద్రాల (జు); సంగీతం: కె. వి. మహదేవన్; దర్శకత్వం: తాపీ చాణక్య.

'శాకుంతలం'

సావిత్రి, రామారావులు శకుంతలాదుష్యంతులుగా రాజ్యంపద్మిచ్చు, రాజలక్ష్మి ప్రొడక్షన్ వారు కాళిదాసుని "అభిజ్ఞాన శాకుంతలం" చిత్రీకరించనున్నారు. కిబ్బుపుగా రంగారావు నటిస్తారట. రచన: సముద్రాల; సంగీతం: సుసర్ల దక్షిణామూర్తి; ఛాయ: రహమాన్, శశ: టీ. వి. ఎస్. శర్మ దర్శకత్వం: కమలాకర కామేశ్వరరావు.

సావిత్రి ద్విపాత్రాభినయం

శ్రీ తాతినేని ప్రకాశరావు దర్శకత్వంలో నిర్మాత: శ్రీ కంచర్ల మాధవరావుగారు నిర్మించనున్న 'శవల పిల్లలు' చిత్రంలో శ్రీమతి సావిత్రి శవల పిల్లలుగా ద్విపాత్ర పోషణ చేయనున్నది.

హైద్రాబాద్‌లో క్రొత్త ప్రొడక్షన్ కంపెనీ

విజయదశమినాడు హైద్రాబాద్‌లో "శ్రీ ఆదినారాయణ ప్రొడక్షన్సు" అనే సంస్థకు ప్రారంభోత్సవం జరిగింది. ఈ సంస్థకు చెందిన శ్రీ ఆదినారాయణారెడ్డి, శ్రీ ఇ. ఆర్. నాగేశ్వరరావుగార్లు ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులు నాహ్వానించారు.

వీరు జనవరిలో తమ చిత్రాన్ని సెట్సు పైకి తీసుకుపోగలరని తెలుస్తున్నది. పెద్దపాత్రలు మినహా తక్కిన వాటికి హైద్రాబాద్ నుండే నటీనటులను తీసుకుంటారట. సాంకేతిక నిపుణులను కూడా స్థానికంగా ఎన్నుకుంటారట.

శ్రీ శంభూ ఫిలింస్ "పూజాఫలము"

శ్రీ శంభూ ఫిలింస్‌వారి "పూజా ఫలము" చిత్ర నిర్మాణం పూర్తయింది. లోగడ 'సమ్మిన బంటు' చిత్రమును నిర్మించిన శ్రీ యార్లగడ్డ వెంకన్నచౌదరిగారి సోదరుడైన శ్రీ దగ్గుబాటి లక్ష్మీనారాయణ చౌదరి నిర్మిస్తున్న యీ చిత్రంలో నాగేశ్వరరావు, సావిత్రి, జగ్గయ్య, జమున, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, హేమలత, రాజశ్రీ మున్నగువారు నటించారు. కథ, సంభాషణలు: డి. నరసరాజు. సంగీతం: పాలూరు రాజేశ్వరరావు. ప్రముఖ దర్శకుడు: శ్రీ బి. యన్. రెడ్డి. దర్శకత్వం వహించిన యీ చిత్రమును సంక్రాంతి పండుగకు విడుదల చేయుటకు సన్నాహాలు చేయబడుతున్నాయి. విడుదల: నవయుగ.

జనగామలో కాంతారావుకు సన్మానం

సినీనటుడు శ్రీ టి. ఎల్. కాంతారావుకు జనగామ జ్యోతిర్మయి కళాసమితి వారిటీచం సన్మానం జరిపారు. ఈ సన్మాన సభకు శ్రీ పెద్ది నారాయణగారు రక్షకత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ హనుమంతరావుగారు స్వాగతం చెప్పగా, శ్రీ శంకరయ్యగారు సన్మానపత్రాన్ని, నటరాజ విగ్రహాన్ని సమర్పించారు.

శ్రీ కాంతారావుగారు సన్మానం చేసినందులకు, కృతజ్ఞత ప్రకటించారు.

ఆతర్వాత సమితివారిచే "పేదెంటుమందు" నాటికను, ఆంధ్ర భాషాభివర్ధని ఉన్నత పాఠశాలవారిచే "బంగారం" గేయ నాటికను ప్రదర్శించారు.

కాంపౌండర్ పాత్రధారి శ్రీ సుబ్రహ్మణ్యంపు ప్రథమ బహుమతిని, డాక్టర్ పాత్రధారి శ్రీ అప్పారావుకు ద్వితీయ బహుమతిని శ్రీ కాంతారావు అందజేశారు.

* * *

"అనుబంధాలు" చిత్ర నిర్మాతలు వాసవీ పిక్చర్సువారు. "వీరపాట్లు" అనే మరో చిత్రం తీయనున్నట్లు తెలిసింది. శ్రీ ఎన్. టి. రామారావుగారు నాయకునిగా నటిస్తారని తెలిసింది.

ఉయ్యూరులో ఘంటసాలకుసన్మానం

ప్రముఖ సంగీత దర్శకులు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావుకు వుయ్యూరులో నివంబరు 19 న లలితకళాసమితిచే సన్మానం జరిగింది. సభకు డా॥ కె. రంగారావుగారు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా శ్రీ ఘంటసాల ప్రసంగిస్తూ తాను బహు పేదకుటుంబంలో జన్మించానని, ఇప్పటికి 5000 పాటలకు పైగా పాడానని, 90 చిత్రాలకుపై సంగీత దర్శకత్వం వహించానని తెలిపాను.

శంభూఫిలిమ్సువారి "పూజాఫలము"లో జమున

డిసెంబరులో రానున్న "శ్రీ కనకదుర్గమ్మ" డాక్యుమెంటరీ

ఈ డాక్యుమెంటరీ చిత్రానికి నవంబరు 20 న ఉదయం మూడు పాటలను శ్రీమతి యస్. జానకి పాడగా రికార్డింగ్ అయింది. మరొక పాటను సంగీత దర్శకుడు, శ్రీ బి. గోపాలంగారు పాడారు. కృష్ణవేణినటి ప్రవాహంపై శ్లోకాలను రికార్డుచేశారు. దీనికి దర్శక-నిర్మాత: శ్రీ యస్. దుర్గారావు డిసెంబరు నెలలోవిడుదల చేయటానికి సన్నాహములు చేస్తున్నారు.

ఫిలిం రిప్రజెంటేటివ్‌ల దినభత్యం పెంచటానికి ప్రొడ్యూసర్లు నిర్ణయం

కడపజిల్లా ప్రొడ్యూసర్లలోని రౌనక్, అన్వర్‌టాకీస్, శ్రీ వెంకటేశ్వర పిక్చర్‌ప్యాలెస్, శేషమహల్ సినిమాథియేటర్ల యజమానులు సమావేశమై ప్రస్తుతం సినిమా రిప్రజెంటేటివ్‌లకు ప్రస్తుతం యిస్తున్న బత్తా రు 3-50 లను పెరిగిన డీవన ప్రయాణపుస్థాన్ని పెంచటం సమంజసమని భావించుచూ తీర్మానించారు. ఈ తీర్మానము ననుసరించి ఈనెల 22 వ తేదీ నుండి బత్తా రు 4-50 లు యిస్తారు.

నిర్మాణం పూర్తిచేసుకొంటున్న శ్రీ విజయకుమార్ పిక్చర్ ప్రొడెక్షన్ యజమానికూడ ఇందుకు తమ అంగీకారం తెలియజేశారు.

రఘురాం ఫిలిమ్సు మూడో చిత్రం 'బ్రహ్మచారి'

ప్రస్తుతం 'కలవారి కోడలు' చిత్రం నిర్మిస్తున్న రఘురాం ఫిలింస్‌వారు, కృష్ణకుమారి, రామారావు నాయికా నాయకులుగా 'బ్రహ్మచారి' అనే తమ మూడవ చిత్ర నిర్మాణాన్ని తలపెట్టినట్లు తెలుస్తున్నది. 'కలవారి కోడలు' త్వరలో - బహుశః డిసెంబరులో - విడుదల కావచ్చునట.

నటులుగా రచయితలు

ఇంతవరకు రచయితలుగానున్న శ్రీ బోటుకూచి సాంబశివరావు (హైద్రాబాదు నవ్యసాహితీసమితి, ఆంధ్ర విశ్వసాహితీ సమితుల అధ్యక్షులు), శ్రీ జి. వి. జి. కృష్ణ (మద్రాసులో ఫిలిం జర్నలిస్టు, 'డిటెక్టివు' పత్రిక సంపాదకులు) గారలు రోనా ఫిలింస్‌వారి "అమ్మానాన్న"లో నటిస్తున్నారు. కృష్ణగారు లోగడ "దేవదాసు"లో చిన్నపాత్రా ఒకటి ధరించారు.

ఇంకా ఇందులో జానకి, కాంతారావు, హరనాథ్, రాజశ్రీ, రాజనాల, సురభివాలనరస్వతి, వాయాదేవి, దదలవాడ, బాలకృష్ణ మున్నగువారు నటిస్తున్నారు. సంగీతం: టి. వి. రాజు; నిర్మాత, దర్శకుడు: యడపల్లి లక్ష్మీనారాయణ

పద్మాలయావారి "మాధనమ్మకాలు"లో సరోజాదేవి, జెమినీగణేశన్

హిందీ చిత్ర వార్తలు

శ్రీ దేవ్‌ఆనంద్ ఈస్టుమన్ కలర్‌లో తియనున్న చిత్రంలో ఉమర్‌ఖయ్యాంగా సునీల్ దత్ నటిస్తారు.

* * *

శ్రీ కేదార్‌శర్మ దర్శకత్వంలో పుష్పా పిక్చర్స్‌వారు ఈస్టుమన్ కలర్‌లో "చిత్రలేఖ"ను తీస్తున్నారు. ఇందులో మీనాకుమారి, అశోక్‌కుమార్, ప్రదీప్‌కుమార్, మహమూద్, నీత, శోభన, మినూముంతాజ్, జీవన్ కళ మున్నగువారు నటీనటులు. సంగీతం: రోషన్.

* * *

మాలాసిన్హా, ధర్మేంద్ర, మహమూద్, శశికళ, రాజ్‌మెహ్రా మున్నగువారితో కైరాన్ ప్రొడక్షన్సువారు ఈస్టుమన్ కలర్‌లో "నీలి ఆకాశ్" అనే చిత్రాన్ని శ్రీ రాజేంద్ర భాటియా దర్శకుడు: మాటలు: విశ్వామిత్ర ఆదిల్; రాజా మొహిదీ అలీఖాన్; సంగీతం: మదన్‌మోహన్.

* * *

నందా, ధర్మేంద్ర, బలరాజ్ సహానీ, హెలెన్ మున్నగు వారితో యూనియన్ ప్రొడక్షన్సువారి మొదటిచిత్రం 'హమ్‌కదమ్' చిత్రం త్వరగా షూటింగ్ జరుగుతున్నది. సంగీతం రోషన్; నృత్యదర్శకుడు: సత్యనారాయణ్, దర్శకత్వం: బీరెన్‌భట్.

* * *

సాధన, జయ్ ముఖర్జీలు నాయికా నాయకులుగా ఎన్‌రంగ్ ఫిలిమ్సువారు నిర్మిస్తున్న రెండవ చిత్రానికి "గాలీ గులాబీ కి సేజ్ హై" అని పేరుపెట్టారు. సంగీతం: రవి, దర్శకుడు: ఆర్. కె. నయ్యర్.

* * *

లతామంగేష్కర్, ముకేశ్‌లు పాడిన ఒక పాటను పై జయంతీమాల, మనోజ్‌కుమార్‌లపై అంజలీపిక్చర్సు 'హోలీ-కేసేజ్' లో చిత్రీకరించారు. ఈషూటింగ్ ఉదకమండలంలో జరిగింది. గుల్షన్‌నందా నవల ఆధారంగా తీస్తున్న యీ చిత్రానికి రచన, దర్శకత్వం రెండూ శ్రీ ఇంద్రరాజ్ ఆనంద్ నిర్వహిస్తున్నారు.

* * *

రాజశ్రీ, ధర్మేంద్రలు ముఖ్య పాత్రధారులుగా ఫిలింఇస్ ప్రొడక్షన్సువారు ఈస్టిమన్ కలర్‌లో నిర్మిస్తున్న తొలిచిత్రం "కహీంఔర్ మిలాకర్‌దేఖో" షూటింగ్స్ ఇటీవల బొంబాయి రూప్‌తారా స్టూడియోలో ప్రారంభమయ్యాయి. ఇందులో యింకా సిలోవనా ఘటర్జీ, మజ్నూ, అచలసచ్‌దేవ్ మున్నగువారున్నారు. సంగీతం: మదన్‌మోహన్.

* * *

మీనాకుమారి, మహమూద్, బిట్టూ, పరీద్, మాధవి నటిస్తున్న ఉమాశంకర్ ప్రొడక్షన్సువారి "మేరే హమ్ సఫర్" షూటింగ్ ఇటీవలే ఆరంభమైంది. సంభాషణలు: పండిత ముఖ్‌రాయ్ శర్మ; సంగీతం: రోషన్, దర్శకత్వం: హృషీకేశ్ ముఖర్జీ ఈ చిత్రానికి గుల్షన్‌నందా నవల ఆధారం.

* * *

బీస్ సాల్‌బాద్ చిత్రం నమర్పించిన గీతాంజలీవారి "కొహ్రా" చిత్రం రెండవది. ఆ చిత్రములో నటించిన ప్రముఖ నటీనటులు యీ చిత్రంలోకూడ ఉన్నారు. మంచి వినోదదాయకమైన యీ చిత్రంలో తమాషాలు, చక్కని సంగీతం, మంచిచిత్రణయగాదలు, హృదయాలను ఆకర్షించి, కదిలిస్తాయి. సినిమారంగంలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించే మంచి కథ, చక్కని నిర్మాణం ఈ చిత్రంలో చూడవచ్చు.

దర్శకుడు: వీరేన్ నాగ్, నిర్మాత, సంగీత దర్శకుడు: హేమంతకుమార్, మాటలు, పాటలు: కైఫీ అజ్మీ. ఛాయ: మార్టల్ బ్రగాంజ, నటీనటులు: వహీదా రెహమాన్, బిశ్వజిత్, లలితపవార్, మదన్‌పురి, తరుణ్‌బోస్, మన్‌మోహన్‌కృష్ణ, బాంద్ ఉస్మానీ, అసిత్‌సేన్, అభిభట్టాచార్య మున్నగువారు.

సమీక్ష

అఖిలభారతశాంతిమహాసభ చర్చలు, తీర్మానాలు

అఖిల భారత శాంతిమహాసభ పంజాబు రాష్ట్రంలోని చారిత్రాత్మక పట్టణమైన "అమృతసర్"లో ఈ నెల 1, 2, 3 తేదీలలో జరిగింది. ఈ మహాసభకు దేశం నలుమూలల నుండి మూడువేలమంది ప్రతినిధులు వచ్చారు. విదేశాలనుండికూడా ప్రతినిధులు వచ్చారు.

ముఖ్యంగా సోవియట్ రష్యా సుండీలుయుంబా యూనివర్సిటీ అధ్యక్షులు ఎస్. రుష్యంతసేవ్ నాయకత్వాన జోరాజాయిబిన, ప్రొఫెసర్ బజోవస్కీ, ప్రొఫెసర్ చెలిషమోవ్, ఇటలీ నుండి పార్లమెంటు సభ్యులు, ప్రముఖ శాంతి సమితి అధ్యక్షవర్గ సభ్యులులైన స్పానో, ఆఫ్రికాదేశంనుండి న్యాసాలాండ్‌కు చెందిన శాంతి ఉద్యమ నాయకులు కుంపెండా, నార్తు రొడీషియాకు చెందిన మ్విపింగా, జెకోస్లోవేకియా నుండి ఉపఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ లూకాస్, యుగోస్లావియానుండి శాంతి ఉద్యమ నాయకులు సిమిక్, క్యూబానుండి, మనదేశంలోని రాయదారి అయిన నొబెల్‌గ్రాడ్, అరబ్‌లీగ్ ప్రతినిధిగా పరీద్ ఇజ్జదిన్, శాంతి మహాసభకు గౌరవ ప్రతినిధులుగా విచ్చేశారు.

భారతదేశం నలుమూలలనుండి వచ్చిన ప్రతినిధులలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారు, కార్మిక, కర్షక వర్గాలకు చెందిన వారు, న్యాయవాదులు, డాక్టర్లు, రచయితలు కళాకారులు ఉన్నారు.

ఆంధ్ర ప్రతినిధులు

దక్షిణ భారతదేశం నుండి శాంతి మహాసభకు వెళ్ళిన ప్రతినిధివర్గాలలో ఆంధ్ర ప్రతినిధివర్గమే పెద్దది. ఈ ప్రతినిధి వర్గంలో మొత్తం తొమ్మిది మంది ఉన్నారు. ఈ ప్రతినిధివర్గానికి ఆంధ్రప్రదేశ్ శాంతి సంఘం అధ్యక్షులు, శాసన సభ్యులునైన శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య నాయకత్వం వహించారు. మిగిలిన సభ్యులు: (1) డా. బి. వి. ఎల్. ఎన్. రాజు (ఆంధ్రప్రదేశ్ శాంతి సంఘ ప్రధాన కార్యదర్శి, నిజదోలు). (2) శ్రీ కొంపెల్ల కామేశ్వరరావు (ఉపాధ్యక్షులు, నిజదోలు (పేదీయూనియన్‌కౌన్సిల్) (3) శ్రీ టి. వి. రత్నం, (జిల్లా శాంతిసంఘ సహాయ కార్యదర్శి, నిజదోలు). (4) టి. ఎల్. ఎన్. రెడ్డి (ఆంధ్రప్రదేశ్ శాంతిసంఘ సహాయ కార్యదర్శి, ఆనంతపురండిల్లా) (5) శ్రీ వి. ఆనంద రామయ్య (ఆంధ్రప్రదేశ్ శాంతి సంఘ ఉపాధ్యక్షులు, నెల్లూరు) (6) శ్రీ ఆలూరి నారాయణరావు (ఆంధ్ర ప్రదేశ్ శాంతి సంఘ సభ్యుడు (గుంటూరు). (7) కుమారి ఆలూరి విజయదుర్గ (విద్యార్థిని- గుంటూరు). (8) శ్రీ సి. హెచ్. వెంకయ్య (గుంటూరు).

ప్రతినిధులకు ఏర్పాట్లు

పంజాబు ప్రజలు అతిథి సత్కారాలకు ప్రఖ్యాతివహించారు. మహాసభ ప్రతినిధులవల్ల పంజాబు ప్రజాసీరుకు మాసిన అదరాభిమానాలు మమ్మలను ముగ్ధులను చేశాయి. వీధిప్రేమదు పోటీయా అన్నట్లు ఆక్కడి వాతావరణం కూడా ఎప్పుడు చలి చేరుటచే చాలా ఆహ్లాదకరంగా వుంది. దేశపు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడ్డ గ్రాండ్‌హోటల్‌లోను, హోటల్ అరోహాలోను బస చేశారు.

మహాసభ

అఖిలభారత శాంతిమహాసభ ప్రత్యేకంగా పామియానాలతో నిర్మించిన శిబిరంలో ఏర్పాటు చేయబడినది. ఆవరణకు 'కిచ్లూనగర్' అని పేరుపెట్టారు.

అమృతసర్ నివాసి, స్వాతంత్ర్య ఉద్యమ నాయకుడు జలియన్‌వాలాబాగ్ వీరుడు. భారత శాంతి ఉద్యమ నాయకులు, లెనిన్ శాంతి బహుమతిగ్రహీత ప్రథమ భారతీయుడునైన చిరస్మరణీయులు డాక్టర్ సైఫుద్దీన్ కిచ్లూపేరు పెట్టడం చాలా సమంజసంగా ఉంది. ఈ సందర్భంలో డాక్టర్ కిచ్లూ గురించి వివరించడం అవసరం.

డాక్టర్ కిచ్లూ

డాక్టర్ కిచ్లూ అఖిలభారత శాంతిసంఘం ప్రథమ అధ్యక్షులు. ఈ దేశంలో మారుమూల గ్రామాలలోని శ్రీ పురుషులు సైతం డాక్టర్ కిచ్లూను, జలియన్‌వాలాబాగ్ వీరుడుగా ఎరిగియున్నారు. ఆయన తన జీవితమంతా స్వాతంత్ర్య పోరాటంలోను, స్వాతంత్ర్యం సాధించిన తరువాత శాంతి పుద్యమంలోను గడిపారు. మన స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనుటకు శాంతికి ఒక కవచం లాంటిదని వీరి నమ్మకం. జలియన్‌వాలాబాగ్ మృతవీరులత్యాగాలు వృథాకారాదేదు. వారి రక్తంచేత పునీతం చేయబడిన, పెంచబడిన స్వాతంత్ర్య వృక్షాన్ని సామ్రాజ్యవాద యుద్ధాలు నరక జాలవు.

భారతదేశాన్ని సామ్రాజ్యవాద సైనిక సంధులలోనికి ఈడ్చడానికి కొన్ని సామ్రాజ్యవాదదేశాలు చేసిన ప్రయత్నాలప్పుడు భారత స్వాతంత్ర్యానికి కలుగబోతున్న ప్రమాదాన్ని డాక్టర్ కిచ్లూ స్పష్టంగా గ్రహించారు. శాంతి స్థాపనకు ప్రపంచ దేశాలలోని ప్రజలు సాగిస్తున్న ప్రపంచ శాంతి పోరాటంతో భారత ప్రజలు కూడా చేతులు కలిపి ఒక ప్రజాపక్షాన్ని కొనసాగించడం ద్వారా భారత స్వాతంత్ర్యాన్ని రక్షించు కొనగలమని వారు నమ్మారు.

1951 లో బొంబాయిలో జరిగిన చారిత్రాత్మక సమావేశంలో డాక్టర్ కిచ్లూ అఖిలభారత శాంతి సంఘమునకు ప్రథమ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. ఆయన కన్ను మూసే వరకు అఖిల భారత శాంతి ఉద్యమానికి నాయకత్వం వహిస్తూనేవున్నారు. ఆనారోగ్య కారణాలవల్ల చివర రోజులలో ఎప్పుడూ కృషిచేయలేక పోయినప్పటికీ ఆయన సలహాలు, సహకారం శాంతి ఉద్యమ కార్యకర్తలకు ఎప్పుడూ వుంటూనే వచ్చాయి.

1953 లో ప్రపంచ శాంతి సంఘ అధ్యక్షవర్గంలో ఒకరుగా ఎన్నుకోబడ్డారు. ఈ పదవిని కూడా వారు తుదివరకూ నిర్వహిస్తూనే వచ్చారు. ఈ మహావ్యక్తి ప్రపంచ శాంతి ఉద్యమానికి చేసిన కృషి అన్ని దేశాల ప్రజలకు వివరంగా తెలుసు. అంతర్జాతీయ మహాసభలలో వారు చేసిన ప్రసంగాలు ఎప్పుడూ ప్రశంసించబడుతూ ఉండడమేగాక ప్రపంచ, శాంతి ఉద్యమాభివృద్ధికి ఎంతో దోహదం చేశాయి.

జలియన్‌వాలాబాగ్ వీరులకు శ్రద్ధాంజలి

నవంబరు 1 వ తేదీ ఉదయం నిక్కు మత గురువైన గురునానక్ జన్మదినోత్సవం నాడు శాంతి మహాసభ జలియన్‌వాలాబాగ్ వీరులకు శ్రద్ధాంజలి సమర్పించడంతో ప్రారంభమైంది. ఈ మహాసభకు విచ్చేసిన దేశ, విదేశ ప్రతినిధులందరు తికోని పార్కు నుండి కాలినడకను బయలుదేరి జలియన్‌వాలాబాగ్ వీరుల స్మారక స్తూపంవద్దకు చేరి, బ్రిటిష్ సామ్రాజ్య ప్రతినిధి డయ్యర్ కిరాతక హత్యలకు గురైన అమర వీరులకు పుష్పాంజలిని సమర్పించారు.

జలియన్‌వాలాబాగ్ అంటేనే భారతీయులకు ఏదోఒక విషాదగాథ గుర్తుకువచ్చి ఒళ్ళు జలదరిస్తుంది. సామ్రాజ్యవాదులైన బ్రిటిష్‌వారు తమ పరిపాలనాకాలంలో ప్రవేశపెట్టిన రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన జరిగింది. అమృతసర్‌లోకూడా యీ దుష్టచట్టానికి వ్యతిరేకంగా తమ నిరసనను తెలియచేయడానికి ప్రజలు డాక్టర్ కిచ్లూ నాయకత్వాన జలియన్ వాలాబాగ్‌లో ప్రదేశంలో సమావేశమయ్యారు. ఆప్రదేశంఎత్తయినమేడలమధ్యగా నున్న విశాలమైన ప్రదేశం. తమ చట్టానికి వ్యతిరేకంగా పంజాబు ప్రజచేస్తున్న ఉద్యమానికి బ్రిటిషుప్రభుత్వ గవర్నరు డయ్యరుదొర దద్దరిల్లాడు. వెంటనేపోలీసుఅధికారిఓడయ్యరును తాను చేయుగలిగినంత హింసాకాండతో విలయతాండవం చేయమని పురమాయించారు. అంతే. వెంటనే జలియన్‌వాలాబాగ్ ముఖద్వారం మూయబడింది. ఇక ప్రజలకు గోడల మధ్యనుండి బయటకు పోవడానికి మిగిలింది ఒకే ఒక సందువంటిదారి. అక్కడ నిసాయిలను కాపలావుంచి ప్రజలపై గుళ్ళవర్షం కురిపించారు. ఇక్కడ జరిగిన చిత్రహింస చెప్పనలవికానిది. యీ చిత్ర హింసకు మొత్తం 2200 మంది శ్రీ పురుషులు గురియయ్యారు. వీరిలో 120 మంది చెల్లాచెదురై పరుగెడుతూ నేలబారు నూతిలో పడి చనిపోయారు. ఈ హింసాకాండే జలియన్‌వాలాబాగ్ హత్యలుగా పేరొంది భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ప్రముఖఘట్టంగా అలంకరించింది. భారతజాతి ఎన్నటికి మరువలేని బ్రిటిష్ రాక్షస విలయతాండమే యీ జలియన్‌వాలాబాగ్ హత్యలు. ఈ హత్యల్లో ప్రాణాలర్పించిన అమరవీరుల స్మారక చిహ్నంగా ఇక్కడ ఒక స్తూపం నిర్మించబడింది.

పంజాబీ యువకుడు ఉద్దామ్‌సింగ్ ఇంగ్లండులో కొన్ని సంవత్సరములు వేచియుండి యీ హత్యలకు కారకుడైన ఓడయ్యరును కాల్చి చంపి ప్రతీకారం తీర్చుకున్న ఉదంతం పాఠకులకు విదితమే.

మహాసభ ప్రారంభంలో ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ యస్. యస్. బన్నా ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

మధ్యాహ్నం జరిగిన అఖిల భారత శాంతి మహాసభకు మహారాజ్ జగత్‌సింగ్‌జీనాందారీ అధ్యక్షత వహించారు. మహాసభకు విచ్చేసిన ప్రతినిధులలో వివిధ రంగాలలో ప్రాముఖ్యత చెందిన సుమారు 50 మంది అధ్యక్షవర్గానికి ఎన్నుకోబడ్డారు. వారిలో శ్రీ దివాన్‌చమన్ లాల్ (ఎం. పి.), పండిట్ సుందర లాల్, శ్రీ బలరాజ్ సహానీ, (ప్రముఖ సినీనటుడు), శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఎమ్.ఎల్.ఎ) శ్రీ రాణాజంగ్‌బహదూర్, గవర్నీడుడు శ్రీ గురుబక్సింగ్, ప్రముఖ రచయితలు శ్రీ విదేశాసంవదముఖర్జీ, శ్రీ ముల్కరాజ్ ఆనంద్, శ్రీ సజ్జద్ జహీర్, శ్రీ రమేష్‌చంద్ర గారలు తదితర ముఖ్యులు వున్నారు.

అధ్యక్షోపన్యాసం

మహాసభాధ్యక్షులు, మహారాజ్ జగత్‌సింగ్ నాందారీ ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"శాంతిస్థాపనకు జరిగిన కృషిలో పంజాబుకు సుదీర్ఘమయిన చరిత్రవుంది. శాంతి ఉద్యమంలో పంజాబు నిర్వహించిన పాత్ర ఏమాత్రం తక్కువకాదు. పంజాబురాష్ట్రంలోని ప్రధాన నగరాలలో ఒకటైన జలంధర్‌లో రెండవ అఖిలభారత శాంతిమహాసభ జరిగింది. అఖిలభారత శాంతిసంఘం ప్రథమ అధ్యక్షులు, లెనిన్ శాంతి బహుమతి పొందిన ప్రథమ భారతీయుడు మా పంజాబు రాష్ట్రీయుడు - డాక్టర్ కిచ్లూ.

స్వాతంత్ర్య పోరాటంలోకూడా మేము చెనుక పడలేదు. నేను ప్రాతినిధ్యం వహిస్తున్న నాందారీవంశం, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ప్రఖ్యాతి గాంచినది. సద్గురు మహారాజ్ రాంసింగ్‌జీ పేరుచెబితే బ్రిటిష్ సామ్రాజ్యానికి సింహ స్వప్నంగా వుండేది. కాని రాంసింగ్‌జీ ఆయుధం 'శాంతి'. శాంతిస్థాపనకు తమ ఆయుధాల నన్నింటిని సముద్రంలో పారవేయండని రాంసింగ్‌జీ తన అనుచరులను హెచ్చరించారు.

మనదేశం అత్యంత క్లిష్ట పరిస్థితులలో నున్న సమయంలో యీ అఖిలభారత శాంతి మహాసభ జరుగుచున్నది. స్వాతంత్ర్యంవచ్చిన తరువాత ఎన్నడూ ఊహించనంతగా చైనీయులు చేసిన దురాక్రమణ ప్రజలను ఉద్రేకపర్చింది.

ప్రజల బలమత్యం, నైతికశక్తి మాత్రమే దురాక్రమణదారులను తరుమగల్గుగలిగాయి. మన ఆయుధ సంపత్తికన్న, మన దృఢ నిశ్చయమే మనలను శత్రువులకు లొంగకుండా చేయగలదు. మనం తీసుకొన్న ప్రతివర్గ శాంతిని దృష్టిలో పెట్టుకొని చేయబడిందని గుర్తు పెట్టుకోవాలి. ఈ సమయంలో మనలో గల రాజకీయ, మత, విభేదాలన్నిటిని విస్మరించి అఖిల విధానాన్ని బలపర్చవలసిన అవసరం ఎంతైనావుంది. మనదేశ క్షేమం దృష్ట్యా మనకు అఖిలవిధానమే అవసరం.

ప్రపంచ శాంతి ఉద్యమానికి ఎనలేని కృషి చేస్తున్న రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవుకు నా ప్రత్యేక అభినందనలు. ఈ మహాసభకు విచ్చేసిన సోవియట్ ప్రతినిధివర్గం, భారత-సోవియట్ సన్నిహితత్వానికి ఒక తార్కాణం. స్వాతంత్ర్య పోరాటాలు జరుపుకున్న దేశాలను మన శాంతి పుద్యమం ఎప్పుడూ బలపరుస్తూనే వుంటుంది. మహాభూతులను హాటిమాటికి తలఎత్తే వలస విధానాన్ని రూపుమాపాలి.

ఆఫ్రికా, క్యూబా తదితర సోషలిస్టుదేశాల నుండి యూరప్‌లోని అభ్యుదయ వర్గాలనుండి ప్రతినిధులు వచ్చినందుకు చాలా సంతోషం. వారందరూ ఈ శాంతిమహాసభ సందేశాన్ని తమదేశానికి తీసుకొనిపోయి వారి ప్రజానీకానికి అందజేస్తారని కోరుచున్నాను.

మనమంతా శాంతిపుద్యమంలో భాగస్వాములమే. ఈమహాఉద్యమాన్ని ఎప్పుడూ వీరోదయలేదు. అందుచేతనే ఈ పుద్యమాన్ని అరవ అగ్రరాజ్యమని వర్ణించడం జరిగింది)

సందేశాలు

ఈ మహాసభ జయప్రదంగా జరగాలని అనేకమంది ప్రముఖులనుండి సందేశాలు వచ్చాయి. ముఖ్యంగా ప్రపంచ శాంతిసమితి అధ్యక్ష వర్గ చైర్‌మన్ శ్రీ జె. డి. బర్నాల్, ఘానా శాంతి పుద్యమ నాయకులు డా॥ డు బాయిస్, కనడా శాంతిసంఘ అధ్యక్షులు డా. జె. ఎస్. డికాల్, లెబనాన్ శాంతిసంఘ అధ్యక్షులు ఎ. టాబెట్ మొదలైనవారు, భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, భారత ప్రధాని పండిత నెహ్రూలాగార్లు సందేశాలు పంపారు.

వివిధ ఉపసంఘాలు

మరుసటి రోజున వివిధ విషయాలను చర్చించి సర్వసభ్య సమావేశానికి సమర్పించడానికి, కొందరు ప్రముఖులతో కొన్ని ఉపసంఘాలు ఏర్పడినాయి.

అవి:

1. 'అలీనవిధానం': శ్రీ దివాన్‌చమన్‌లాల్ (అధ్యక్షులు).
2. "దేశరక్షణ - శాంతియుత పరిష్కార మార్గం": శ్రీ రాణాజంగ్ బహదూర్ (అధ్యక్షులు).
3. "అణ్వస్త్ర పాటవపరీక్ష నిషేధం" :శ్రీ